అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

- 'అర్బన్'పై వివక్ష చూపితే.. ప్రజలతో కలిసి రోడ్డెక్కుతాం
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, పక్కన న్యాలం రాజు

సుభాష్‌నగర్: కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.. ఎక్కడా అభివృద్ధి కన్పించడం లేదని, కేవలం అవినీతి మాత్రమే కన్పిస్తుందని ఆరోపించారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష ఇలాగే కొనసాగిస్తే, ప్రజలతో కలిసి రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇటీవల జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశానని, సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. నగరశివారులో, నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులకు త్వరగా పంపిణీ చేయాలన్నారు. జీజీహెచ్‌లో ఎంఆర్‌ఐ యంత్రం, డాక్టర్ల కొరత నివారణ, అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఆర్‌వోబీ పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మళ్లించాయని ధన్‌పాల్ ఆరోపించారు. కాంట్రాక్టర్లకు నిధులు రాకపోవడంతో పనులను నిలిపేశారన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు న్యాలం రాజు, నాయకులు ఆనంద్ రావు, నాగరాజు, తారక్ వేణు, భూపతి, పల్నాటి కార్తీక్, మాస్టర్ శంకర్, సాయివర్ధన్, రాఘవేందర్, వీరేందర్, నిచ్చెంగ్ లతా కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో



సిరికొండ: మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలను మండల విద్యా శాఖాధికారి పుసాల రాములు శనివారం తనిఖీ చేశారు. తరగతుల్లో బోధనను, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్‌లు, ఖాన్ అకాడమీ తరగతులు, పదో తరగతి ప్రత్యేక తరగతులు మొదలగు అంశాలను ఏంఈవో పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి రిజిష్టర్లను తనిఖీ చేశారు. బోధన తదితర అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి ఉన్నారు.

నేడు జిల్లా మాలల విస్తృత స్థాయి సమావేశం

డిచ్‌పల్లి: జిల్లా కేంద్రంలోని శ్రీరామ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించనున్న మాలల ఐక్య సదస్సుకు జిల్లాలోని అన్ని గ్రామాల మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నిజామాబాద్ డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడు తలారి సాయన్న శనివారం ఒక ప్రకటనలో కోరారు. మాలల ఐక్య సదస్సు అధ్యక్షులు చొక్కం దేవీదాస్, కార్యదర్శి నాంది వినయ్‌కుమార్ ల ఆధ్వర్యంలో ఈ సదస్సులో జరగనుందన్నారు.

ధర్పల్లిలో సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన



ధర్పల్లి: మండల కేంద్రంలోని జగన్నాథ ఆలయం వద్ద జ్ఞాన సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. విగ్రహ దాత లింగాల లక్ష్మి, నాగగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పండితులు వేద మంత్రోచ్చారణల అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, యజ్ఞం ప్రత్యేక పూజలు చేపట్టారు. వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కేంద్రాన్ని డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించాలి



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ డైరెక్టర్ గంగారెడ్డి ఆధ్వర్యంలోనే కొనసాగించాలని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో గల సొసైటీ కార్యాలయంలో చైర్మన్ చెల్లెం గంగాధర్‌కు వారు శనివారం వినతి పత్రం అందజేశారు. వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బిలి రాజు, నారాగౌడ్, సీహెచ్ గంగాధర్, రాజేష్, శివలింగం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలి

నిజామాబాద్ సిటీ: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని సంఘం నాయకుడు గంగాధర్ కోరారు. శనివారం జిల్లాకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. నాయకులు జక్కం సుజాత, ఎల్లయ్య, నాగమణి, స్వప్న, స్వరూప, దామ నాగమణి, సాయవ్వ, నర్సమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,28,200	వెండి(కిలో)	1,78,000
22 క్యారెట్స్	1,18,112	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	32	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	80
బీరకాయ	50	100	దోసకాయ	30	60
దొండకాయ	50	100	ఆలుగడ్డ	30	60
బీర్నీసుకాయ	100	180	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	100
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	100	180	చామగడ్డ	30	60
కొత్తిమీర	80	160	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	100
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

వన్‌వేతో ఇబ్బందులు పడుతున్నాం



దేవి రోడ్డులో నిరసన చేస్తున్న వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో రఘుపతి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని దేవీ రోడ్డులో వన్ వే ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని శనివారం వ్యాపారస్తులు నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా పోలీసులు ఇటీవల దేవీరోడ్డులో వన్ వే ఏర్పాటు చేశారు. దీంతో వ్యాపారాలు కొనసాగడం లేదని వన్ వే తొలగించాలని దుకాణా సముదాయాలు మూసి ఉంచి వ్యాపారస్తులు ఆందోళన చేశారు. వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి దేవి రోడ్డు కు చేరుకుని వ్యాపారస్తులతో మాట్లాడారు. ట్రాఫిక్ తీవ్రత దృష్టిలో ఉంచుకొని వన్ వే ఏర్పాటు చేశామన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన పద్మశాలి మహిళా సంఘం ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను కలిశారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చాట్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు పలు సమస్యలను మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు దాసరి నర్సింలు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మైసల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దు గంగా ప్రసాద్, సహాయ కార్యదర్శి పద్మ సుభాష్, మహిళా సంఘం ఉపాధ్యక్షులు బైస రమాదేవి, ప్రచార కార్యదర్శి గిరిజ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన దేవీరోడ్డు వర్తకులు



పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు సమస్యలు వివరిస్తున్న వర్తకులు

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని దేవీరోడ్డులో వ్యాపారాలు నిర్వహించే దుకాణదారులు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిశారు. శనివారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద పీసీసీ చీఫ్‌ను కలిసి సమస్యలు వివరించారు. ట్రాఫిక్ సమస్యల నేపథ్యంతో పోలీసులు వన్‌వే ఏర్పాటుచేశారన్నారు. దాంతో తమ వ్యాపారాలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. వన్‌వే నిబంధనను ఎత్తివేసేవిధంగా పోలీసులకు సూచించాలని కోరారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించి పాదాచారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పోలీసులకు సహకరిస్తే రాకపోకలకు అంతరాయం కలగదని సూచించారు.

ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరికొండ: విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించుకోవాలని యూఎఫ్‌ఆర్టీఐ రాష్ట్ర కోకన్వీనర్ అంకం నరేశ్ తెలిపారు. మండల కేంద్రంలో పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. సదస్సులో అంకం నరేశ్ మాట్లాడుతు గ్రామ పంచాయతీ నుంచి మొదలుకొని భారత పార్లమెంట్ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని పొందవచ్చన్నారు. దేశంలోని ఆసక్తికరమైన సంఘటనలు, ఉపకార వేతనాలు, పరీక్షల మార్కులు మొదలైన వివరాలు తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టంను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. మరో అతిథి యూఎఫ్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ పెద్ది మురళి మాట్లాడుతు సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిదన్నారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. స.హ.చట్టం ద్వారా దరఖాస్తులు ఏవిధంగా సమర్పించాలో, రుసుముల గురించి విద్యార్థులకు వివరించారు. సమాచార హక్కు చట్టం కరపత్రాలను ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార పొందడం ప్రతి పౌరునికి హక్కు..



మాట్లాడుతున్న కామిడి సతీష్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్‌లోని సామాజిక రచయిత సంఘ కార్యాలయంలో శనివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు తప్పనిసరి అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ప్రేమ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి



మాట్లాడుతున్న దండి వెంకట్

నిజామాబాద్ సిటీ: బీడీ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో బహుజన బీడీ కార్మిక సంఘం రెండో రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. బైక్‌ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ.. తెలంగాణలో 8 లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారని, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ ఎంపీలు బీడీ కార్మికుల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర కార్యదర్శి సిద్దిరాములు, ప్రజాకవి జయరాజ్, రచయిత్ర జూపాక సుభద్ర తదితరులు మాట్లాడుతూ..బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ఆర్థిక ఇబ్బందుల పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సిద్దిరాములు, సబ్బనిలత, ఆంజనేయులు, ఎల్లయ్య, జగదీష్, శ్రీహరి, రాజు, సుజాత, సిరిసిల్లరాజు,రవి ,నర్సిములు, గంగామణి, పోశాని, అరుణ, స్వప్న, సుదర్శన్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, మారుతి, ప్రభాకర్, వడ్ల సాయి కృష్ణ, అనంద్, ప్రవీణ్, సంజయ్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్, తదితర జిల్లా నుండి కార్మికులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీ రమణ

నిజామాబాద్ సిటీ: చేతివృత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర కన్వీనర్ ఎం వీ.రమణ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ వస్తువులు వాడాలని ప్రకటించటం హర్షనీయమన్నారు. ప్రభుత్వాలు బీసీ వర్గాలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. సమావేశంలో పెద్ది వెంకట్రాములు, రమేష్ బాబు, నల్వాల నరసయ్య, కొండ గంగాధర్, ఉడుత రవీందర్, ఇడగొట్టి సాయిలు, ఎస్ రమేష్ గౌడ్, వెంకట్, కోయడ నరసింహులు గౌడ్, కోటగిరి రామా గౌడ్, సుదర్శన్, సిదుగు శేఖర్ గౌడ్, రవి, ఇడగొట్టి వడ్డెన్న, వెంకటేష్, చంద్రకాంత్, గోవర్ధన్, అభిమన్యు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం జి భోజరామ్, పీడీ కె ప్రశాంత్ తెలిపారు. ఇందల్‌వాయి మండలం గన్నారంలో నిర్వహించిన జోనల్ స్థాయి సెలక్షన్ పోటీల్లో వాలీబాల్ అండర్-17 విభాగంలో జి నితిన్, జె రాహుల్, కబడ్డీ అండర్-14 విభాగంలో శ్రీరామ్ ఎంపికైనట్లు వారు తెలిపారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, పీడీతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలలో శనివారం అభినందించారు.

డీఐఈవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేత



రవికుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్ : నగరంలో పలు జూనియర్ కాలేజీలు విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పీడీఎస్‌యూ నాయకులు ఆరోపించారు. ఈమేరకు శనివారం ఆకాలేజీలపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. నగరంలోని జిల్లా ఇంటర్ కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్యా ధికారి రవికుమార్(డీఐఈవో) కు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు దేవిక, నిఖిల్, మనోజ్, సాయికిరణ్, ప్రసాద్, రతన్, సంతోష్, చరణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

బీడీ మార్కెట్‌ను ఎంఎన్‌సీలకు అప్పగించే కుట్ర

బోధన్: బీడీ మార్కెట్‌ను ఎంఎన్‌సీ(మల్టీ నేషనల్ కంపెనీ)లకు అప్పగించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెద్ద కుట్ర చేస్తోందని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.మల్లేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని బీడీ కార్ఖానాలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రెండున్నర లక్షల మంది కార్మికులు బీడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో పొగాకు రైతులు, తునికాకు సేకరణ కూలీలు ఈపరిశ్ర మపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు.నాయకులు, కార్మికులు రాములు, కవిత, రూప, అనిత, నాగరాణి, సావిత్రి,సురేఖ, భాగ్యలక్ష్మి, భానుబీ తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ గవాయ్‌పై దాడి గర్హనీయం

నిజామాబాద్ సిటీ: జస్టిస్ గవాయిపై కోర్టు హాల్‌లోనే న్యాయవాది దాడికి యత్నించడం హేయమైన చర్య అని ప్రముఖ న్యాయవాది నారాయణ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సుజాత, అనిత, గోదావరి, సునంద, నరసమ్మ, మైపాల్, స్వరూప రాణి,అంజలి, కవిత, గంగాధర్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ గవాయ్‌పై దాడి విద్వేష రాజకీయాల్లో భాగమే



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై న్యాయవాది షూ విసరడం ముమ్మాటికి విద్వేష రాజకీయాల్లో భాగమే అని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆకుల పాపయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో నీలం సాయిబాబా, వనమాల సత్యం, అబ్దుల్, శివ పాల్గొన్నారు

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలు చెల్లించాలి



బోధన్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, లేనిచో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల జేఏసీ డివిజన్ చైర్మన్ నాగరాజు, కన్వీనర్ గౌతం కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆ వరణలో వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో కో-కన్వీనర్‌లు సంజయ్ తలారి, ప్రశాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కత్తిపోట్ల నిందితుల రిమాండ్

నిజామాబాద్‌అర్బన్: కత్తిపోట్లకు పాల్పడిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు రెండో టౌన్ ఎస్సై సయ్యద్ ముజాహిద్ తెలిపారు. ఫిబ్రవరి 4న నగరానికి చెందిన అమీర్, అతని భార్య ఆయేషా కలిసి మహమ్మద్ అల్తాపుద్దీన్ కళ్లలో కారం చల్లి కత్తులతో పొడించేందుకు యత్నించారు. బాధితుడు రెండో టౌన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు సన్మానం



ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులతో ఎస్‌ఆర్ కాలేజీ డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్, అధ్యాపకులు

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను కాలేజీ యజమాన్యం శనివారం సన్మానించింది. 2023- 25 సంవత్సరంలో నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఎస్‌ఆర్ జూనియర్ కాలేజీ నుంచి 11 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. దీంతో వీరిని కాలేజీ డీజీఎం గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపక బృందం, ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అడుగుకో గుంత.. తీరెదెలా చింత



ముషీర్‌నగర్ సమీపంలో రోడ్డుపై గుంతలు



ముషీర్‌నగర్ సమీపంలో..

- సిరికొండ మండలంలో వాహనదారుల అవస్థలు
- గుంతలు పూడ్చాలని వినతి

సిరికొండ: మండలంలోని కొండాపూర్ నుంచి ముషీర్‌నగర్ మీదుగా జిల్లా కేంద్రం వైపు వెళ్లే రోడ్డు అత్యంత అధ్వానంగా మారింది. కంకర లేచిపోయి రోడ్డు పెద్ద పెద్ద గుంతలమయంగా మారింది. కొండాపూర్ వడ్డెర కాలనీ నుంచి గడ్డమీది తండా, మెట్టుమర్రి తండా, ముషీర్‌నగర్ మీదుగా కార్నర్ తండా వరకు నాలుగు కిలోమీటర్లకు పైగా గల ఈ రోడ్డులో అడుగు అడుగుకో గుంత దర్శనమిస్తుంది. పాకాల, గోప్యనాయక్ తండా, వర్జన్‌తండా, తూంపల్లి, గోప్య తండా, సర్పంచ్ తండా, కొండాపూర్ గ్రామాల ప్రజలతో పాటు మరో ఐదారు తండాలకు చెందిన ప్రజలు జిల్లా కేంద్రం వైపు ఈ మార్గం గుండానే నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల రోడ్డుతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుంతల్లో కంకర నింపి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



పుసాల తండా సమీపంలో ..



మెట్టుమర్రి తండా సమీపంలో ..

ఆర్థరైటిస్‌ను తొలిదశలోనే గుర్తించాలి



మాట్లాడుతున్న డాక్టర్ మణిదీప్ రెడ్డి

నిజామాబాద్‌నాగారం: ఆర్థరైటిస్ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే కీళ్ల నొప్పులను నివారించవచ్చని నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.మణిదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక జీవనశైలిలో వ్యాయామ లోపం, అధిక బరువు, ఒత్తిడి కారణంగా యువతలో ఆర్థరైటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. కీళ్ల నొప్పుల వాపు లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. ఈసమావేశంలో డా.రామకోటేశ్వర రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.